SET-4

Series €ABA€

Q.P. Code **50**

Roll No.

Candidates must write the Q.P. Code on the title page of the answer-book.

- ఈ ప్రశ్న పత్రంలో అచ్చు వేసిన **6** పుటలు ఉన్నాయో లేదో చూడండి.
- విద్యార్థి ప్రశ్న పత్రంలో కుడివైపు ఇచ్చిన కోడ్ సంఖ్యను సమాధాన పత్రంలోని ముఖ పత్రంలో ఉండాలి.
- **8** ప్రశ్నలు ఉన్నది లేనిది పరిశీలించండి.
- **సమాధానాలను రాయడానికి ముందు ప్రశ్నావళి పత్రంలోని వరుసంఖ్యను రాయండి.**
- ఈ ప్రశ్నావళి పత్రాన్ని చదవడానికి 15 నిమిషాలు కేటయించడం జరిగింది. ప్రశ్నావళి పత్రాన్ని ఉదయం 10.15 ని ఇవ్వబడుతుంది. 10.15 నుండి 10.30 వరకు విద్యార్థులు ప్రశ్నావళి పత్రాన్ని మాత్రమే చదవాలి. ఈ కాలంలో సమాధాన పత్రంలో ఏమీ రాయకూడదు.
- Please check that this question paper contains **6** printed pages.
- Q.P. Code given on the right hand side of the question paper should be written on the title page of the answer-book by the candidate.
- Please check that this question paper contains **8** questions.
- **Please write down the serial number of the question in the answer-book before attempting it.**
- 15 minute time has been allotted to read this question paper. The question paper will be distributed at 10.15 a.m. From 10.15 a.m. to 10.30 a.m., the students will read the question paper only and will not write any answer on the answer-book during this period.

# తెలుగు – తెలంగాణ
# TELUGU - TELANGANA

*సమయం : 2 గంటలు* | *మొత్తం మార్కులు : 40*

*Time allowed : 2 hours* | *Maximum Marks : 40*

**సూచనలు** :

(i) ***భాగం ఎ*** లో మొత్తం ***2*** ప్రశ్నలుంటాయి. ఒక ప్రశ్న అపరిచిత గద్యాంశానికి సంబంధించినది. ఇంకొక ప్రశ్న వ్యాకరణాంశాలాకి సంబంధించినది.

(ii) ***భాగం బి*** లో మొత్తం ***2*** ప్రశ్నలుంటాయి. ఒక ప్రశ్న గద్య భాగం నుంచి, ఇంకొక ప్రశ్న పద్యభాగం నుంచి ఉంటాయి. రెండు ప్రశ్నలకు అంతర్గత ఎంపిక ప్రశ్నలు ఇవ్వడం జరిగింది.

(iii) ***భాగం సి*** లో మొత్తం ***2*** ప్రశ్నలుంటాయి. ఒక ప్రశ్న ఉపవాచకం నుంచి, ఇంకొక ప్రశ్న సాహిత్య చరిత్ర నుంచి ఉంటాయి. రెండు ప్రశ్నలకు అంతర్గత ఎంపిక ప్రశ్నలు ఇవ్వడం జరిగింది.

(iv) ***భాగం డి*** లో మొత్తం ***2*** ప్రశ్నలుంటాయి. ఒక ప్రశ్న వ్యాసరచనకు, ఇంకొక ప్రశ్న అనువాదనికి సంబంధించినవి. వ్యాస రచనకు అంతర్గత ఎంపిక ఇవ్వడం జరిగింది. అనువాదినికి అంతర్గత ఎంపిక లేదు.

***Instructions*** **:**

*(i)* ***Part A*** *total* ***2*** *questions. One question from Unseen Passage, another question from Grammar Section.*

*(ii)* ***Part B*** *total* ***2*** *questions from Prose and Poetry. Internal Choice questions are given.*

*(iii)* ***Part C*** *total* ***2*** *questions from non-detailed and History of Literature. Internal choice questions are given.*

*(iv)* ***Part D*** *total* ***2*** *questions from Essay Writing and Translation. Internal choice questions are given for Essay Writing. No choice for translation.*

## భాగం ఎ (PART A)

**1.** కింద ఇచ్చిన అపరిచిత గద్యాన్ని చదివి ఇచ్చిన ప్రశ్నలకు సమాధానాలు రాయండి (Unseen Passage) : *4×2=8*

కాకతీయుల కాలంలో తెలుగు ప్రాంతమంతా ఏకఛత్రాధిపత్యం కిందకి వచ్చింది. ఈ కాలంలో తెలుగు ప్రాంతంలో ప్రధాన మతం పాశుపతశైవం. గోళకీ మతానికి చెందిన పాశుపత శివాచార్యులు గుంటూరు, కర్నూలు, కడప మండలాల్లోనే గాక ఇంకా అనేక స్థలాల్లో శైవ పీఠాలు స్థాపించారు. మందడంలోని గోళకీ మఠంలో ప్రసూతి ఆరోగ్యశాల కూడా ఉండేదని శాసనాల వల్ల తెలుస్తోంది. కాకతీయులు శిల్పాన్నే కాకుండా వాస్తుశిల్పాన్ని కూడా పోషించారు. నాట్యకళ కూడా ఆ కాలంలో వర్ధిల్లింది. గణపతి దేవుని సేనాని అయిన జాయపుడు సంగీత నాట్యశాస్త్రాల గురించి రెండు గొప్ప గ్రంథాలు రాశాడు. అయితే ఇప్పుడు వాటిలో నృత్తరత్నావళి మాత్రమే లభిస్తుంది. శ్రీశైలంలో అరవై నాట్యకూటాలు ఉండేవని చెప్పుకొనేవారు. ఆ కాలంలో సంస్కృత, ఆంధ్రభాషలు సమానంగా వర్ధిల్లాయి. ఉభయ భాషల్లోనూ శాసనాలు వేయించారు. వీళ్ల కాలంలో మహాతటాకాలు నిర్మించడంవల్ల పాడి పంటలతో తులతూగుతూ దేశం సుభిక్షంగా విరాజిల్లింది. గణపతిదేవుడు తక్కిన మహాకవుల కృషివల్ల తెలుగు ప్రజలలో సమైక్యతా భావానికి ఆ కాలంలోనే స్థిరమైన పునాదులు ఏర్పడ్డాయి. కాకతీయ సామ్రాజ్యం అంతరించినప్పటికీ ఆనాటి యుగ వైభవాన్ని తెలుగు భాషలో శైవ వాఙ్మయం గణనీయంగా ప్రస్తుతించింది. పండితారాధ్యుని

శివతత్త్వసారం, పాల్కురికి సోమనాథుని బసవపురాణం, పండితారాధ్య చరిత్ర, నన్నెచోడుని కుమారసంభవం, విద్యానాథుని ప్రతాపరుద్రీయం ఆనాటి సాంఘిక పరిస్థితులకు దర్పణం పట్టిన అత్యుత్తమ గ్రంథాలు : మారన విరచితమైన మార్కండేయ పురాణం కూడా కాకతీయ యుగం నాటిదే.

**ప్రశ్నలు :**

(i) శైవ పీఠాలను ఎవరు, ఎక్కడ స్థాపించారు ?

(ii) కాకతీయులు ఏయే కళలను పోషించారు ?

(iii) కాకతీయుల కాలంలో దేశం సుభిక్షంగా విరాజిల్లడానికి కారణం ?

(iv) కాకతీయుల కాలంలో సాంఘిక పరిస్థితులకు దర్పణం పట్టిన గ్రంథాలు ఏవి ?

## వ్యాకరణ విభాగం (Grammar Section)

**2.** (ఎ) ఛందస్సు : కింది పద్యపాదాలలో **ఒకదానికి** గణవిభజన చేసి, పద్యాన్ని గుర్తించండి : *1×3=3*

(i) బుట్టనెవ్వడు కర్మలు బుట్టుచుండు

(ii) కారణము లేకయును నుప
కార పరత్వమున నొరుల కార్యంబులకున్

(బి) అలంకారం : కింది వాటిలో **ఒకదానికి** అలంకారం గుర్తించి లక్షణం రాయండి : *1×3=3*

(i) ఆ నగరం మేడలపై నుంచి చంద్రుణ్ణి చేతితో తాకవచ్చు.

(ii) మామకాగమన వార్తనెరిగింపుము.

## భాగం బి (PART B)

**3.** కింద ఇచ్చిన గద్యభాగంలోని ప్రశ్నలలో **ఒకదానికి** 80 పదాలలో సమాధానం రాయండి. *1×4=4*

(i) 'మాతాజీ మహారాణి' గురించి రాయండి.

(ii) సరళాదేవి చౌదురాణి చేసిన సేవలను తెలపండి.

**4.** కింద ఇచ్చిన పద్యానికి ప్రతిపదార్థం రాయండి (లేదా) ఇచ్చిన ప్రశ్నకు 80 పదాలలో సమాధానం రాయండి. *1×4=4*

(i) తొంగిళ్ళపైనిడి లింగమూర్తికిని
నంగన గావించు నభ్యంజనంబు
ముక్కొత్తు జెక్కొత్తు ముక్కన్నుబులుము
నక్కొత్తు గతుపొత్తునట వీపునివురు

**(లేదా)**

(ii) మనిషి మంచివాడైతే కలిగే ప్రయోజనా లేవి ?

## భాగం సి (PART C)

**5.** కింది వాటిలో **ఒక** ప్రశ్నకు 80 పదాలలో సమాధానం రాయండి. *1×4=4*

(i) స్వాతంత్ర్యవాహిని నాటికలోని పాత్రల స్వభావాన్ని రాయండి.

(ii) స్వాతంత్ర్యవాహిని నాటక కథను వివరించండి.

**6.** కింది వాటిలో **ఒకదానికి** 100 పదాలలో జవాబు రాయండి. *1×5=5*

(i) శ్రీ శ్రీ మహాప్రస్థానం గురించి రాయండి.

(ii) దాశరథి రచనలను పేర్కొనండి.

## భాగం డి (PART D)

**7.** కింది వాటిలో **ఒకదానిని** గురించి 100 పదాలలో వ్యాసం రాయండి. *1×5=5*

(i) మాతృభాషలో విద్యాబోధన

(ii) దేశభక్తి

(iii) కరోనాలో పేదల పరిస్థితి

**8.** కింది ఆంగ్ల వాక్యాలను తెలుగులోకి అనువదించండి : *1×4=4*

Morocco is a country in Africa. It is the most north-western country. It borders the Atlantic Ocean to the west and the Mediterranean Sea to the north. It borders Algeria to the west. Folk stories are a very important part of Moroccan culture. These are stories that tell about the beliefs, traditions and history of Morocco and the Moroccan people. From these stories, listeners can learn a lot about Morocco and what is important to Moroccans.